# అటకమీద వీణ

## శ్రీకారం రామ్మోహన్


"ఆపిల్ల గొంతు చాలా బాగుంది. ఎంత బాగా పాడిందో... ఈ సంబంధమే ఖాయం చేసుకుందాం.... ఏం వదినా?" అడిగాడు మధు.

శారద ఏమీ మాట్లాడలేదు.


"వాడు నీ గ్రీన్ సిగ్నల్ కోసం నిన్నటి నుంచి అడుగుతుంటే ఏమీ చెప్పవేమిటి? ఆ అమ్మాయి పాట మధునే కాదు మనందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది కదా. నాక్కూడా సంగీతమంటే గొప్ప అభిమానం. మరి సరే అనటానికి ఎందుకు సందేహం?" నిలదీశాడు ఆనంద్ భార్యను.

శారద సమాధానం చెప్పకుండా చిరునవ్వు నవ్వి బట్టలు ఆరేయడానికి డాబా మీదికి వెళ్ళిపోయింది. ఆమె తీరు అర్థం కాక అన్నదమ్ములిద్దరూ మొహమొహాలు చూసుకున్నారు.

మధు బొంబాయిలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. హైదరాబాదు వచ్చినప్పుడల్లా కొన్ని సంబంధాలు చూడటం, అవి నచ్చకపోవటం గత రెండేళ్ళుగా సాగుతున్న తంతు. ఈసారి చూసిన రెండు సంబంధాలు కూడా నచ్చటంతో చిక్కొచ్చింది.



ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, న్యూజెర్సీ తెలుగు కళాసమితి, రాజాలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 1997 కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ.





# ఆంధ్రజ్యోతితో నా అనుబంధం

పాఠకుడిగా ఆంధ్రజ్యోతితో నా అనుబంధం ఆరంభ సంచిక నుంచి ముడిపడి వుంది. తొలి సంచిక నా చిన్నప్పుడు మా ఇంట్లో కొన్న రోజు నాకు ఇంకా గుర్తుంది. అప్పటినుంచి ఆంధ్రజ్యోతి నాకొక అలవాటుగా, క్రమంగా ఒక వ్యసనంగా మారింది. ఆ తర్వాత నేను కథలు రాయడం మొదలుపెట్టిన కొత్తల్లో 1974 ఆంధ్రజ్యోతి దీపావళి సంచికలో నా కథ 'నేల క్లాసు'కు రెండో బహుమతి లభించడంతో నాకొక గుర్తింపు వచ్చింది. మధ్యలో చాలా కాలం రచనా వ్యాసంగానికి దూరంగా వున్నా ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వస్తున్న మంచి మార్పులకు స్పందించి మళ్ళీ కథలు రాయడం మొదలుపెట్టాను. ఇటీవల గురజాడ పేజీలో నా కథ 'జాలిగుండె'ను ప్రచురించి నాకు రచయితగా పునర్జన్మనిచ్చింది ఆంధ్రజ్యోతి.

–శ్రీకాంతం రామ్మోహన్

ఏది ఖాయం చేసుకోవాలన్నది పెద్ద చర్చనీయాంశమైంది. మొదటి సంబంధం అమ్మాయి పేరు వందన. ఎం.బి.ఏ. చేసింది. చాలా అందంగా వుంది. చూడగానే అమ్మాయి అందరికీ నచ్చింది. అన్ని విధాలా తగిన సంబంధం అనుకున్నారు. అయితే రెండో సంబంధం కూడా చూసి నిర్ణయం తీసుకోవచ్చనుకున్నారు. వందన అందం బాగా నచ్చటంతో రెండో సంబంధానికి అయిష్టంగానే బయలుదేరాడు మధు.

అమ్మాయి పేరు వాణి బి.కాం. చదివింది. చామనఛాయ. ఓ మోస్తరు అందం. సంగీతం వచ్చన్నారు. వాళ్ళు అడక్కపోయినా అమ్మాయి తండ్రి ఆమెను పాడి వినిపించమన్నాడు. ఆ అమ్మాయి గళమెత్తి పాడటం మొదలుపెట్టింది. అంతే.... అదొక అద్భుత రసానుభూతి.... ఆమె గానం అందరినీ ఆనందపరవశుల్ని చేసింది. అంత కమ్మటి గొంతు.. .. అంత గొప్ప గానం.

ఇంటికి రాగానే మధు తాను వాణిని తప్ప మరొకరిని చేసుకోనని ప్రకటించాడు. ఆనంద్ కూడా తన ఓటు వాణికే వేశాడు. అంత గొప్ప సంగీతం అబ్బటం దేవుడిచ్చిన వరమని ఆ పిల్లే తనకు కోడలిగా రావాలని నిర్ధారించింది అత్తగారు. అందరికీ ఏకగ్రీవంగా నచ్చిన ఆ పిల్ల గురించి శారద ఒక్క ముక్క కూడా మాట్లాడకపోవటం అందరినీ ఆశ్చర్యపరిచింది. మధుకి వదినంటే ప్రత్యేకమైన అభిమానం. ఆమె అభిప్రాయమంటే గౌరవం. కాని వాణి గురించి పెదవి విప్పకపోవటంతో అతను చిన్నబుచ్చుకున్నాడు.

* * * *

పెళ్ళి చూపుల్లో వాణిపాట శారదను కదిలించివేసింది. ఆ పాట వింటుంటే ఆమెకు ఉద్వేగంతో కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎంత తీయని సంగీతం... పదేళ్ళ క్రితం తను కాపురానికి వచ్చినప్పటి సంఘటనలు గుర్తొచ్చాయి.

'శారదా... నేను నిన్ను చేసుకోవటానికి కారణం ఏమిటో తెలుసా? నీ వీణాగానం. పెళ్ళి చూపుల్లో నువ్వు వాయించిన 'నగుమోము....' కీర్తన నాకెంత నచ్చిందో తెలుసా... వెంటనే నిర్ణయించేసుకున్నాను' మొదటి రాత్రి ఆనంద్ తన వీణాగాన ప్రావీణ్యాన్ని మెచ్చుకుంటుంటే శారద తన అదృష్టానికి మురిసిపోయింది.

సంగీతమంటే తనకు చాలా ఇష్టం. అందులోను వీణంటే మరీను. తండ్రి తనకు ఇచ్చిన పాకెట్ మనీ సంవత్సరంపాటు దాచుకుని వీణ కొనుక్కుంది. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా మూడు సంవత్సరాలపాటు మాస్టారు దగ్గరకు వెళ్ళి వీణ నేర్చుకుంది. తనకున్న శ్రద్ధను మాస్టారు చాలా మెచ్చుకునేవారు. సాధన చేస్తే తనకు మంచి భవిష్యత్తు ఉందనేవారు. రేడియో స్టేషన్‌లో తన మిత్రులకు చెప్పి ప్రోగ్రాములిప్పించారు. పెళ్ళయ్యాక తన పరిస్థితి ఎలా ఉంటుందో అని తను చాలా భయపడింది. కాని తన వీణావాదన నచ్చి ఆనంద్ తనను చేసుకున్నాడని చాలా సంతోషపడింది.

'మీకు నిజంగా సంగీతమంటే ఇష్టమా?' అడిగింది.

'నాకు సరిగమలు కూడా రావు కానీ సంగీతమంటే మాత్రం పిచ్చి' అన్నాడు ఆనంద్.

'నాకు వీణంటే ప్రాణం. ఇంకా చాలా నేర్చుకోవాలి. మీలాగా అభిరుచి ఉన్నవాళ్ళు దొరకటం నా అదృష్టం' అంది శారద.

'నా భార్య గొప్ప వీణా విద్వాంసురాలైతే నాకు మాత్రం గర్వం కాదా?' అన్నాడు ఆనంద్. శారద హృదయం ఆనందంతో పులకరించింది.



**ఇంకా సందేహం**

అక్షయ్‌కుమార్ ఫ్యాన్ల క్లబ్బే కాదు ఫియాన్సీల క్లబ్‌కూడా వుంది. ఇతడు బాలీవుడ్‌లో అందంగా కనిపించిన ప్రతి అమ్మాయిని ప్రేమించి, నిశ్చితార్థం కూడా చేసుకున్న తర్వాత వారితో తగువులాడి విడిపోతుంటాడు. ఈ మధ్యనే రవీనా మీద అలిగి ఆమెతో విడిపోయాక, నిపుణీ అనే ఎయిర్‌హోస్టెస్‌తో అక్షయ్ నిశ్చితార్థం చేసుకున్నాడు. ఇప్పుడూ అతను ఆ అమ్మాయికి బై చెప్పి మళ్ళీ రవీనాతో చక్కర్లు కొడుతున్నాడని వార్తలొస్తున్నాయి.

పెళ్ళైన తర్వాత మొదటిసారి శారద ప్రోగ్రాం రేడియోలో వస్తున్నపుడు ఆనంద్ చాలా హడావిడి చేశాడు. రికార్డింగ్‌కు తను కూడా వెంట వెళ్ళాడు. కార్యక్రమం ప్రసారమయ్యే రోజున మిత్రులకు, బంధువులకు అందరికీ ఫోను చేసి చెప్పాడు. కార్యక్రమాన్ని టేప్ చేసి ఇంటికి వచ్చిన ప్రతి వాళ్ళకు వినిపించేవాడు. అతని హడావిడి తనకు సిగ్గుగాను, కొద్దిగా చిరాగ్గాను ఉండేది.

'ఏమిటి పెళ్ళయ్యాక కూడా మీ పుట్టింటివాళ్ళ ఇంటిపేరుతో అనౌన్స్ చేశారు నీ పేరు. నువ్వు వాళ్ళకి ఇంటిపేరు మారిన సంగతి చెప్పలేదా?' అనడిగాడు శారదను.

'ఏమోనండీ, నేను పట్టించుకోలేదు' అంది శారద.

వెంటనే ఆకాశవాణికి పెద్ద ఉత్తరం రాశాడు. శారద ఇంటిపేరు మారిందని ఇక ముందు ప్రోగ్రామ్స్‌లో ఆ విధంగా అనౌన్స్ చేయాలని సూచించాడు.

'ఇంత చిన్న విషయానికి గొడవెందుకండీ' అంది శారద.

'చిన్న విషయమా? వీణ వాయించేది నా పెళ్ళామని తెలియక్కర్లేదా?' అన్నాడు.

రెండుమూడుసార్లు రేడియోలో శారద వీణప్రోగ్రాములు ప్రసారమయ్యేసరికి ఇంట్లో ఆడపడుచుకి, అత్తగారికి అసహనం ప్రారంభమైంది.

'వదినా, నాకుకూడా నేర్పించవా? నేను కూడా రేడియోలో వాయిస్తాను!' అంటూ వెంటపడేది ఆడపడుచు గౌరి.

'దానికి కూడా నేర్పించమ్మా...పెళ్ళికావాల్సిన పిల్ల' అనేది అత్తగారు.

సాధన కోసం వీణ తీయగానే గౌరి వచ్చి కూర్చునేది. పోనీ, నేర్పిద్దామని ప్రయత్నిస్తే ఆపిల్లకు సంగీతజ్ఞానం కాని, నిజంగా నేర్చుకోవాలన్న శ్రద్ధగాని ఇసుమంత కూడా లేవు. పైగా 'అమ్మా, వదిన చూడు, నాకు నేర్పించకుండా తనే వాయించుకుంటోంది' అంటూ తల్లకి నేరాలు చెప్పేది.

'ఈసారి నేషనల్ ప్రోగ్రాంలో వాయించే అవకాశం వచ్చేట్లు వుందండీ. కొన్నిరోజులు మా మాస్టారు దగ్గరకు వెళ్ళి కొత్తకీర్తనలు నేర్చుకుంటాను. అని అడిగింది ఒకరోజు ఆనంద్‌ను. 'రోజూ వెళ్ళడం కుదరదేమో...నీకు నేనొక మంచి ఉద్యోగం చూశాను. మా ఫ్రెండ్ వాళ్ళ కంపెనీలో ఖాళీ వుంది. రేపు ఫస్టునుంచి రమ్మన్నాడు. నెలకి వెయ్యి రూపాయిలు ఇస్తారు." అన్నాడు ఆనంద్.

'ఉద్యోగమా...మరి వీణసాధన చేసుకోవడం కుదరదేమో?' అంది శారద

'సాయంత్రం వాయించుకోవచ్చులే. ఒక్కప్రోగ్రాంకి నీకు రేడియోవాళ్ళెంతిస్తారు? మూడొందలు... రెణ్ణెల్లకోసారి. దానికోసం నెలకి వెయ్యిరూపాయిల ఉద్యోగం వదులుకుంటామా?' అన్నాడు ఆనంద్.

కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కూడా తను ఉద్యోగం చేయాల్సిన అవసరం వుందని శారదకు తెలును. కాళ్ళదగ్గరకు వచ్చిన ఉద్యోగం వదులుకోనూలేదు.

ఉద్యోగంలో చేరాక వీణ వాయించుకునే తీరిక దొరకడం గగనమైపోయింది. శారదకు. సాయంత్రం ఇంటికిరాగానే కాసేపు వాయించుకుందామని తీస్తే అత్తగారు సన్నాయినొక్కులు నొక్కేది.

'అమ్మాయి శారదా....పగలంతా ఉద్యోగమంటూ పోతావు, కాస్త సాయంకాలమైనా వంటపనిలో సాయంచేయకుండా వీణ పట్టుకొని కూర్చుంటే ఒక్కదాన్ని ఎలా చచ్చేది? అంటూ సాధించేది.

సాయంత్రం కుదరడంలేదని పనంతా అయ్యాక రాత్రి పడుకోబోయేముందు వాయించుకుందామంటే ఆనంద్ అలక ప్రదర్శించేవాడు.

'నీ సంగీత సాధనకు ఈవేళే దొరికిందా, సరదాగా గడపాల్సిన టైమ్‌లో వీణ పట్టుకొని కూర్చుంటామేమిటి? పది దాటింది, రా! అంటూ చికాకుపడేవాడు.

రికార్డింగ్‌కి ముందు రెండు మూడు రోజులు బాగా సాధన చేసుకుందామన్నా కుదరని పరిస్థితులు క్రమంగా వచ్చాయి. రికార్డింగ్ వున్నరోజున సెలవుకోసం, లేదా పర్మిషన్ కోసం ఆఫీసులో బలిమాలుకోవడం, తోడెవ్వరు లేకుండా ఒంటరిగా వీణను మోసుకుంటూ రేడియోస్టేషన్‌కు వెళ్ళిరావడం, కార్యక్రమం ప్రసారమయ్యే రోజున ఇంట్లో ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో రేడియో పెట్టుకొని వినడానికి కూడా సంకోచం...శారదకు తన సంగీతం సార్థకత ఏమిటో అర్థంకాలేదు. సాధన లేక కార్యక్రమాల్లో అపస్వరాలు రావడంతో ఆకాశవాణిలో అవకాశాలు కూడా క్రమంగా తగ్గిపోయాయి.

ఒకరోజు ఆదివారం మనశ్శాంతికోసం వీణవాయించుకుంటోంది. ఎవరో అతిథులు రావడంతో మంచంమీద వీణపెట్టి వెళ్ళింది. వచ్చినవారితో మాట్లాడుతుండగా ధామ్మని శబ్దం రావడంతో పరుగున వెళ్ళిచూసింది.

'నేనేం చేయలేదు వదినా.....వాయిద్దామని తీసేసరికి అదే క్రిందపడిపోయింది' అంటూ గౌరి ఏడువుమొహంతో కనబడింది.

బీటలువారిన వీణను చూసేసరికి శారదకు గుండెబద్దలైనట్లయింది. తెగిపోయిన తీగెలు తన హృదయతంత్రుల్ని కత్తిరించినంత బాధ కలిగించాయి. తన ప్రాణాతిప్రాణమైన ఆవీణను ఒడిలోకి తీసుకొని హృదయవిదారకంగా శోకిస్తూ కూర్చుంది.

'పీడాపోయింది.....పని తోచకుండా టింగుటింగుమంటూ అదో పెద్దనసైపోయింది.' అంది అత్తగారు.

ఇంట్లో అందరికి ఆవీణ పగిలిపోవడం పెద్ద రిలీఫ్‌గా వున్నట్టుంది. ఆరోజున ఆవీణను అటకెక్కించారు. ఆతర్వాత ఎవ్వరూ దాని ఊసెత్తలేదు. ఏళ్ళు గడిచిపోయాయి. గౌరికి పెళ్ళయి వెళ్ళిపోయింది. తనకు పిల్లలు పుట్టారు. ఉద్యోగంలో ప్రమోషన్లు వచ్చాయి. కాని మళ్ళీ ఆఇంట్లో వీణ వినిపించలేదు.

* * * *

'వదినా....ఆఖరుసారిగా అడుగుతున్నాను. ఏదో ఒక సంబంధం ఖాయం చేసుకొని నేను బొంబాయి వెళ్ళిపోవాలి. వాణి వాళ్ళకు కబురు చేద్దామా? 'అడిగాడు మధు.

'నీకు నామాట మీద గౌరవం వుంటే మన్వు ఆఎం.బి.ఏ అమ్మాయి వందననే చేసుకో 'అంది శారద.'

'ఏం వదినా....నీకు వాణి పాట నచ్చలేదా' అడిగాడు మధు ఆశ్చర్యంగా!

'అమ్మో సంగీతం దైవాంశసంభూతం.

'మరి'?

'నేను పెళ్ళయిన కొత్తల్లో వీణ వాయించేదాన్ని, గుర్తుందా?

'అవును, చాలాబాగా వాయించేదానివి.

'ఇప్పుడా వీణ ఎక్కడుంది.

'అటకమీద......

శారద అంతర్యం గ్రహించిన మధు మారుమాట్లాడకుండా మౌనంగా వెళ్ళిపోయాడు అక్కడినుంచి.


ఆమె పేరు ధాత్రి
అందమైన గృహిణి
అతని పేరు జక్కర్
చక్కనైన ఆర్టిస్టు
వాళ్ళిద్దరి మధ్య
ఓ మగాడు!
ఆ మగాడు ఆమె భర్త!
డా. కోగంటి విజయలక్ష్మి
మిస్టరీ సస్పెన్స్
ఫామిలీ సీరియల్




జీవితంలో అరుదుగా ఎదురయ్యే
త్రివర్ణ మనోభాష్యం
అతి త్వరలో!